సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

విశ్వంభర, ఐడిపిఎల్: కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో ఐ డి పి ఎల్ ఎక్స్ రోడ్ లో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేసిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, దివాకర్ గౌడ్ విజయ్ శేఖర్ గౌడ్,ఆనంద్ గౌడ్ ప్రభా గౌడ్,సంతోష్ గౌడ్,సురేష్ గౌడ్,సంజు గౌడ్,రాజు గౌడ్,లక్మన్ గౌడ్ అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో

విశ్వంభర, నెల్లికుదురు : మండల కేంద్రం నెల్లికుదురు లోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సింగారపు కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలు తమ సమస్యలను ఎక్కడికో వెళ్లి చెప్పుకోవడం కన్నా అందుబాటులో ఉన్న మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ప్రోగ్రాంలో వినతుల ద్వారా చెప్పుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించినందున వేదికను వినియోగించుకోవాలన్నారు.అన్ని శాఖల అధికారులు ప్రజావాణి పేరుతో ఒకే వేదికపై చేరుకోనున్న దృష్ట్యా సమస్యల పరిష్కారానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం రెండు మార్లు మండల పరిషత్ కార్యాలయంలో జరిగినట్లు ఎంపీడీవో వెల్లడించారు.

వధూవరులను ఆశీర్వదించిన టిఎన్జీవోస్ నేత

విశ్వంభర, బషీర్ బాగ్ : యూసఫ్ ఫంక్షన్ హాల్‌లో మూర్తి కుమారుడు బి.సందీప్, స్వాతి ల వివాహం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తెలంగాణ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు కె.ఆర్. రాజ్‌కుమార్ నూతన వధూవరులు సందీప్-స్వాతిలకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నరేష్, సుధాకర్, సత్యనారాయణ, జయపాల్ తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే

విశ్వంభర, పరిగి : దోమ మండల పరిధిలోని తిమ్మాయి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానికనాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి నూతన గృహంలోకి అడుగుపెట్టిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..తమ సొంతింటి కల నెరవేరడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని లబ్ధిదారు తెలుపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంత్ కుమార్ ,దోమ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు

విశ్వంభర, రామన్నపేట : యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, తుమ్మలగూడెం గ్రామ వాస్తవ్యులు మల్లం శ్యామల మల్లయ్య గౌడ్ కుమారుడు మధు గౌడ్‌వైష్ణవిల వివాహానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గోదాసు శ్రీమన్నారాయణ, కె.వి.సుధాకర్ రాజు, గుండాల నరసింహ, గోపు బాలరాజు యాదవ్, సింగరబోయిన కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

విశ్వంభర, దేవరుప్పుల : దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామంలో ముత్యాలమ్మ బోనాలు, చౌదూరు గ్రామంలో పోచమ్మ బోనాల పండుగలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని ముత్యాలమ్మ తల్లిని, పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రితో పాటు మండల నాయకులు,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరంనకు అత్యున్నత గౌరవం

విశ్వంభర, రామన్నపేట: హైదరాబాద్‌లోని బిర్లా ప్లానిటోరియం భాస్కర ఆడిటోరియంలో ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ధూమ్ ధామ్-దమ్ము నీదా? నాదా?" డాన్స్ కాంపిటీషన్ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరంకు అరుదైన అత్యున్నత గౌరవం లభించింది. సాంస్కృతిక, సామాజిక సేవా రంగాలతో పాటు దివ్యాంగుల సంక్షేమం, హక్కులు, విద్య, ఉపాధి రంగాల్లో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా "భారత్ కళా వైభవ్-2026" రాష్ట్రస్థాయి అవార్డును ప్రదానం చేశారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును డాక్టర్ ఎండీ ఆరిఫ్ వుద్దీన్ చేతుల మీదుగా విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలానికి చెందిన డాక్టర్ నకరకంటి అశోక్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నకరకంటి అశోక్ మాట్లాడుతూ, దివ్యాంగుల హక్కుల సాధన కోసం విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం చేస్తున్న నిరంతర పోరాటానికి లభించిన ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. దివ్యాంగ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు విద్య, ఉద్యోగం, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారి హక్కుల పరిరక్షణ కోసం ఫోరం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ, దివ్యాంగులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజం మొత్తం బాధ్యత అని అన్నారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణతో పాటు వారి కళా, సాంస్కృతిక, ఇతర ప్రతిభా సామర్థ్యాలకు తగిన వేదికలు కల్పించేందుకు ఫోరం మరింత విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. దివ్యాంగుల హక్కుల ఉద్యమానికి స్ఫూర్తిదాయకం విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరంకు లభించిన "భారత్ కళా వైభవ్-2026" అత్యున్నత గౌరవం దివ్యాంగుల హక్కుల ఉద్యమానికి మరింత స్ఫూర్తిని స్తుందని ఫోరం ప్రతినిధులు పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం, హక్కులు, విద్య, ఉపాధి, సామాజిక గౌరవం కోసం ఫోరం భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పనిచేస్తుందని తెలిపారు.

22-ఏ నిషేధిత జాబితా నుంచి అర్హుల భూములను తొలగించాలి

రైతుల హక్కులను కాలరాయడం సరికాదు: బీజేపీ మోత్కూరు మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్

విశ్వంభర, మోత్కూరు : మోత్కూరు మండలంలోని 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న అర్హులైన రైతుల భూములను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, వెంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించాలని బీజేపీ మోత్కూరు మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పనకబండ గ్రామంలో రైతుల భూ సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటూ, హక్కు పత్రాలతో అనుభవిస్తున్న భూములు 22ఏ నిషేధిత జాబితాలో ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిషేధిత జాబితాలో ఉండటం వల్ల భూములను విక్రయించలేక, అవసరానికి తాకట్టు పెట్టుకోలేక, కుటుంబ అవసరాలకు ఆర్థిక సహాయం పొందలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి ప్రభుత్వానికి చెందనప్పుడు 22ఏ జాబితాలో ఎందుకు ఉంచుతున్నారని ఆయన ప్రశ్నించారు. అర్హత ఉన్న భూములను గుర్తించి నిషేధిత జాబితా నుంచి తొలగించడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తోందని నిలదీశారు. రైతుల కుటుంబ అవసరాలు, వారి కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతుల భూ సమస్యలను కేవలం ఫైళ్లకే పరిమితం చేయకుండా రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. అర్హులైన రైతుల భూములను 22ఏ జాబితా నుంచి తొలగించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బీజేపీ రైతుల పక్షాన నిలబడి ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి గౌరు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు, పనకబండ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం, ఉపాధ్యక్షులు గుంటి సతీష్, మార్గం సుజాత, బత్తిని హరికృష్ణ, మండల నాయకులు ఐలమ్మ, రాజమల్లు, వల్లమాల ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 3న మాదిగ మహిళల సదస్సును జయప్రదం చేయాలి

విశ్వంభర, మహబూబాబాద్ : సెప్టెంబర్ 3న ఉమ్మడి వరంగల్‌లో నిర్వహించనున్న మాదిగ మహిళా సమాఖ్య, మహాజన మహిళా మండలి ఉమ్మడి జిల్లా సదస్సును విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో మహిళా ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాదిగ మహిళా సమాఖ్య జాతీయ అధికార ప్రతినిధి ఇనుగుర్తి మణి మాదిగ, మహాజన మహిళా మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఎండి రజియా హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ 3న వరంగల్‌లో జరిగే ఉమ్మడి జిల్లా సదస్సుకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అలాగే రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లాల్లో నూతన కమిటీల ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి, మహిళా నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లాలోని మహిళా నాయకత్వం మొత్తం సెప్టెంబర్ 3న వరంగల్‌కు చేరుకుని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూల సింధుజా, మలోత్ శారద, గుగులోతు జ్యోతి, మందుల తిరుమల, కందిపాటి మంగమ్మ, పోలేపంగు మహేశ్వరి, ధారావత్ నీలా, బానోతు సోనీ, గుండెపాక ప్రమీల, బానోతు దుర్గా, పూల తిరుపతమ్మ, పొడుగు పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- బాకారం గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్

విశ్వంభర, మొయినాబాద్ : గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించేందుకు లిమ్స్ న్యూరో కార్డియో ఆసుపత్రి ముందుకు రావడం అభినందనీయమని బాకారం గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ అన్నారు. మొయినాబాద్ మండలం బాకారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం లిమ్స్ న్యూరో కార్డియో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు ఖరీదైన కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవడం ఆర్థికంగా భారంగా మారుతుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో కార్పొరేట్ ఆసుపత్రి వైద్య బృందమే స్వయంగా గ్రామీణ ప్రాంతాలకు వచ్చి ఉచిత వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించడం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో న్యూరాలజీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, ప్రసూతి వైద్యం, యూరాలజీ, చర్మవ్యాధులు, కంటి వ్యాధులు తదితర సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ సుధాకర్ యాదవ్, ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, ఉమారాణి బిక్షపతి గౌడ్, కొండకల్ల అమృత ఎల్లయ్య, బిక్షపతి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, వడ్ల మీనాక్షి, ఆశా వర్కర్లు వడ్ల స్వప్న, అనిత, నిర్మల,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూసపల్లి రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

విశ్వంభర, మహబూబాబాద్ : మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లపూసపల్లి రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానికులు రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నర్రా శ్రావణ్ మాట్లాడుతూ.. మూడు కోట్ల నుంచి తాళ్లపూసపల్లి వెళ్లే మార్గంలోని మజీద్ పరిసర ప్రాంతంలో ఉన్న నాలుగు కూడళ్ల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాన రహదారిపై నుంచి వచ్చే వాహనదారులు, సందుల నుంచి రోడ్డుపైకి వచ్చే వాహనాలను సరిగా గమనించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఇటీవల కాలంలో అనేక వాహన ప్రమాదాలు జరిగి పలువురు గాయాలపాలై, పలు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై గతంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదాల నివారణకు రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంద శంకర్, తండా శ్రీనాథ్, మునుకుంట్ల రాజు, ఎండీ రఫీ, జక్కుల నరేష్, యాకయ్య, పాషా, ఫజల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పల్లికొండ సంగీతకు 'భారత్ కళా వైభవ్' అవార్డు రావడం అభినందనీయం

విశ్వంభర, హైదరాబాద్ : నిర్మల్ జిల్లా మామడ మండలం కోరిటికల్ గ్రామానికి చెందిన పల్లికొండ సంగీత గంగపుత్ర కు ఆమె చేస్తున్న సేవలను గుర్తించి 'భారత్ కళా వైభవ్ అవార్డు' అందించడం పట్ల నిర్మల్ జిల్లా గంగపుత్రుల ఐక్యత వేదిక ప్రతినిధి పుట్టి రాజు హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ జీవితంలో ముందుకు సాగుతున్న సంగీత తన కష్టాలను అధిగమిస్తూ ఉద్యోగ సాధన కొనసాగిస్తూనే, తనలాంటి నిరుపేద యువతకు అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో సోల్జర్స్ గ్రూప్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పేద ఉద్యోగార్థులకు ఉచిత మార్గదర్శకత్వం అందిస్తున్నారని తెలిపారు. పుస్తకాలు కొనుగోలు చేసే స్థోమత లేని నిరుపేద అభ్యర్థులకు ఉచితంగా పుస్తకాలు అందిస్తూ, వారిని ఉద్యోగ సాధన దిశగా ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమన్నారు. తాను ఉద్యోగం కోసం సిద్ధమవుతూనే, తన భవిష్యత్తుతో పాటు ఎంతోమంది నిరుపేద యువత భవిష్యత్తు గురించి ఆలోచించడం సంగీతలోని సేవా స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు.నిరుపేద కుటుంబం నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొని, తన ప్రతిభతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా గుర్తింపు పొందుతూ భారత్ కళా వైభవ్ అవార్డు' అందుకోవడం నిర్మల్ జిల్లా గంగపుత్ర సమాజానికి గర్వకారణమని పుట్టి రాజు పేర్కొన్నారు.పల్లికొండ సంగీత భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, మరెందరో నిరుపేద విద్యార్థులు, ఉద్యోగార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు.

గౌస్ కుటుంబానికి ఉపాధ్యాయుల ఆపన్నహస్తం

విశ్వంభర, మహబూబాబాద్ : ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయుడు గౌస్ కుటుంబానికి అండగా నిలిచేందుకు మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ మిత్రులు మానవతా దృక్పథంతో అందించిన ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండు మురళి రూ.22,000 విలువైన చెక్కును గౌస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గండు మురళి మాట్లాడుతూ, గౌస్ సార్‌ను రైలు ప్రమాదంలో కోల్పోవడం ఎంతో విషాదకరమని, ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఉపాధ్యాయ మిత్రుల సహకారంతో అందించిన ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి కొంతైనా తోడ్పాటుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి మాశెట్టి రాంబాబు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ వినోద్ సార్, గట్టు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బొంపల్లిలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ

విశ్వంభర, పరిగి : మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని సమాజంలో శాంతి, సోదరభావం మరియు మత సామరస్యాన్ని చాటిచెప్పే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు మైనార్టీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రవక్త చూపిన కారుణ్య, సేవా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, పేదలకు సహాయం చేయడం ద్వారానే నిజమైన పండుగ పరమార్థం సిద్ధిస్తుందని పేర్కొన్నారు.



కల్వకుర్తి పట్టణ కేంద్రంలో పార్థసారథి ఫంక్షన్ హాల్లో వనపర్తి జిల్లా పాన్గల్ మండలం తెల్లరాళ్లపల్లి గ్రామానికి చెందిన ముంత చంద్రకళ, శివరాజ్ యాదవ్ కూతురు అనిత తిరుపతి యాదవ్ వివాహ వేడుకల్లో యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, కుటుంబ సమేతంగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- విశ్వంభర, హైదరాబాద్